# రైతుల బెంగ తీరుస్తున్న బెండ

బెండ పంట

**తొట్టంబేడు, నూన్‌కుటీడ:** ఆన్నదాతలు సాధారణ పంటలకు స్వస్తి పలికి.. ప్రత్యామ్నాయ పంటలైన కూరగాయల సాగుపై ఆసక్తి చూపుతున్నారు. ఆధిక దిగుబడులతో రాణిస్తున్నారు. ప్రధానంగా సుస్థిర విధానంలో పంట చేపట్టడమే కాకుండా సేంద్రియ ఎరువులను వినియోగిస్తూ తక్కువ పెట్టుబడితో ఆధిక ఆదాయాలు పొందుతున్నారు. తొట్టంబేడు మండలం శివానాథపురం గ్రామానికి చెందిన రైతు వెంకటేష్ గత రెండేళ్లుగా బెండ సాగుకు శ్రీకారం చుట్టి రోజువారీగా ఆదాయాలను ఆర్జిస్తున్నారు.

**సాగు విధానం..** బెండ సాగుకు నీరు నిలువని సారవంతమైన నేలలు అనుకూలం. అన్ని కాలాల్లోనూ సాగు అనుకూలమే. ప్రధానంగా వర్షాకాలం ముందుగా విత్తనాలను విత్తుకోవాలి. సాగుకు ముందు నేలను రెండు సార్లు బాగా దుక్కి చేసి కలుపు అందులో తొలగించి, ఆకుమడుల తొగళ్లు వ్యాప్తి చెందుతాయి. అవసరం మేరకు 10 రోజులకు ఒకసారి క్రిమి సంహారక మందులు పిచికారీ చేస్తుండాలి. 60 సెంట్ల పస్థిర్ల సాగులో రోజు మార్చి రోజు(సస్యరక్షణ చర్యలు పాటిస్తే) 250-300 కేజీల దిగుబడి వస్తుంది. విత్తిన 45 రోజులకు పంట దిగుబడి ప్రారంభమై 120 రోజుల పాటు కోత కోసి ఆదాయం పొందవచ్చు.

**మార్కెట్ వసతి..** పొలాల్లోనే స్థానికులకు కొంత దిగుబడిని అమ్ముకోవచ్చు. సమీపంలోని శ్రీకాళహస్తి మార్కెట్‌కి తరలించి విక్రయించవచ్చు. డిమాండ్ మేరకు కిలో ధర తక్కువ ఉన్న రైతులు సాగు చేసుకోవచ్చు.

**సంరక్షణ చర్యలు..** శ్రీకాళహస్తి, నాయుడుపేట పట్టణాల్లో నాణ్యమైన విత్తనాలు లభిస్తాయి. 60 సెంట్ల విస్తీర్ణంలో సాగు చేసేందుకు 1.5 కేజీల విత్తనాలు రూ.6 వేలకు కొనుగోలు చేశారు. విత్తనాలను అర ఆడుగు కంటే తక్కువ దూరంలోనే విత్తుకోవచ్చు. కలుపు నివారణ చర్యలు క్రమంతప్పకుండా చేపట్టాలి. వర్ష కాలంలో వేరు కుళ్ళు, కాండం తొలుచు, ఆకుమడత తెగుళ్లు వ్యాప్తి చెందుతాయి. అవసరం మేరకు 10 రోజులకు ఒకసారి క్రిమి సంహారక మందులు పిచికారీ చేస్తుండాలి. 60 సెంట్ల పస్థిర్ల సాగులో రోజు మార్చి రోజు(సస్యరక్షణ చర్యలు పాటిస్తే) 250-300 కేజీల దిగుబడి వస్తుంది. విత్తిన 45 రోజులకు పంట దిగుబడి ప్రారంభమై 120 రోజుల పాటు కోత కోసి ఆదాయం పొందవచ్చు.

**మార్కెట్ వసతి..** పొలాల్లోనే స్థానికులకు కొంత దిగుబడిని అమ్ముకోవచ్చు. సమీపంలోని శ్రీకాళహస్తి మార్కెట్‌కి తరలించి విక్రయించవచ్చు. డిమాండ్ మేరకు కిలో ధర రూ.40-50 వరకు పలుకుతోంది. వ్యాపారులు డిమాండ్ మేరకు ధరలు నిర్ణయించి కొనుగోలు చేస్తుంటారు.

**లాభాలు వస్తున్నాయి**

గత రెండేళ్లగా బెండ తోట సాగు చేస్తున్నా నష్టాలు చవిచూడలేదు. గతంలో ఇదే పంటను సాగు చేసి రూ.35 వేలు పెట్టుబడి పెట్టి కూలీలు, మందులు ఖర్చులు పోను రూ.1.10 లక్షల ఆదాయం వచ్చింది. బెండ సాగుకు కూలీల వినియోగం తక్కువ అయినందున ఈ ఏడాది సాగుకు శ్రీకారం చుట్టాను.

**- వెంకటేష్, రైతు, శివనాథపురం, తొట్టంబేడు మండలం**

# వాహన సేవలో తరిస్తూ..!

- శ్రీరంగం శ్రీవైష్ణవులది ప్రత్యేకత
- ఇతర వృత్తుల్లో ఉంటూనే ఉత్సవాల్లో భాగస్వామ్యం

పల్లకిని మోస్తున్న శ్రీరంగ శ్రీవైష్ణవులు

**తిరుచానూరు, నూన్‌కుటీడ:** శ్రీపద్మావతి అమ్మవారి ప్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో అమ్మవారు పలు వాహనాలపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ సేవల్లో తమిళనాడులోని శ్రీరంగానికి చెందిన శ్రీవైష్ణవ సంప్రదాయకులు పాల్గొంటున్నారు.

❖ శ్రీరంగంతో పాటు పరుగర ప్రాంతాలకు చెందిన పలువురు శ్రీవైష్ణవ్ నేతృత్వంలో 32 ఏళ్లగా అమ్మవారి వాహనసేవ కైంకర్యంలో పాలు పంచుకుంటున్నారు. వీరు మొత్తం 52 మంది ఉన్నారు. చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో ఐటీ రంగంలో.. మరికొందరు రైల్వే, బ్యాంక్, ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. వీరిలో పలువురు విద్యార్థులూ ఉన్నారు.

అమ్మవారి వాహనం ఎంతటి బరువున్నా భక్తి భావంతో ఈ సేవలో తరిస్తున్నారు. ఒక్కో వాహనానికి మరి ఉద్ద లతో తయారు చేసిన 28 అడుగుల పొడవైన నాలుగు తుండ్లు, కొయ్యతో తయారు చేసిన రెండు ఆడ్డ పట్టీలు, గొడుగు పరకలు, ఇద్దరు అర్చకులు, గొడుగులు పట్టేందుకు మరో ఇద్దరు ఉంటారు. వీటన్నింటికి కలిపితే ఒక్కో వాహనం రెండున్నర టన్నులకు పైగా బరువవుతుంది. ఉదయం, రాత్రి వాహన సేవలో ఒక్కో వాహన సేవలో సుమారు మూడు గంటలపాటు బరువును మోస్తూ వాహన బ్యారర్లు తమ భక్తిభావాన్ని చూపుతున్నారు. మూడు గంటల పాటు నమచుకుంటూ భుజం మీద మోస్తూ నాలుగు మాడవీధుల్లో తిరగమంటే సాధారణ విషయం కాదు. భుజంపై ఉట్టి కాయ కాసినట్లు మారినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా అమ్మవారి సేవలో తరిస్తున్నారు.

❖ శ్రీరంగంలోని శ్రీరంగనాథ స్వామి ఆలయంలోనూ వీరు ఇలాంటి సేవలు అందిస్తున్నారు. వీరు వాహనం మోసేటప్పుడు, వారి నడకలో నాలుగు రకాల్లని విధానాలు పాటిస్తారు. ఎవరూ వాహనమ్ను పై ఉన్న అమ్మవారు, వాహన సేవ వీక్షిస్తున్న భక్తులు తన్మయత్వం చెందుతారు. తిరువారూరు (భహ్మోత్సవాలు వచ్చాయంటే తమ ఉద్యోగాలకు సెలవులు పెట్టి వచ్చేస్తారు. వీరికి తిరిగి ఉచితంగా బస, భోజనం కల్పించి, వస్త్ర బహుమానం, ప్రయాణ ఖర్చులు చెల్లిస్తోంది.

❖ వాహన సేవకులు మాట్లాడుతూ సాక్షాత్తూ శ్రీమహాలక్ష్మివు దేవేరి అయిన శ్రీపద్మావతి అమ్మవారిని తమ భుజస్కంధాలపై మోయడం పూర్వజన్మ సుకృతమన్నారు. అందరికీ ఈ అవకాశం రాదని, అమ్మవారి ఆశీర్వుదాలే తమకు ఇటువంటి మహద్భాగ్యం దక్కించిని వారందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# శీతాకాలంలో పశువులకు టీకాతో రక్ష

రైతేరాజు

**జీఎన్‌కండ్రిగ, నూన్‌కుటీడ:** ఆవులు, గేదెలకు శీతాకలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. శీత కాలంలో వచ్చే కొన్ని వ్యాధులు సూక్ష్మాతి సూక్ష్మమైన కణాలలో వ్యాపించి ఉంటాయి. పశువులు ఈ వ్యాధుల బారిన పడితే వైద్యం లేదు. అందుచేత వ్యాధులు దరిచేరకుండా చూడడమే పాడిరైతులకు మంచిది. వ్యాధులు సోకకుండా ఉండాలంటే ముందస్తుగా పశువులకు టీకాలు వేయించుకోవడమే ఉత్తమం.

**హెచ్‌ఎస్ టీకాలు:** ఆవులు, గేదెలకు తప్పకుండా టీకా వేయించాలి. దీనివల్ల పశువుల్లో గొంతువాపు వ్యాధి రాకుండా నివారించవచ్చును. ఈ వ్యాధి సోకితే పశువులకు గొంతువాపు రావడంతోపాటు శ్వాస తీసేటప్పుడు గురక వస్తుంది.

**గోట్ పాక్స్ టీకా:** ఈ టీకా వేయించడం ద్వారా ఆవుల్లో చర్మ ముద్ద రోగాన్ని రాకుండా నివారించవచ్చు. ఈ వ్యాధి సోకిన ఆవులకు చర్మంపై చీముతో కూడిన గడ్డలు, కళ్లలో నీరు చేరడం వంటి లక్షణాలు ఎదుర్కొంటాయి ఆనారోగ్యానికి గురవుతాయి.

పాడి రైతు లందరూ టీకాపై అపోహలకు గురికాకుండా పశువులకు పైన తెలిపిన టీకాలు వేయించుకునే గొంతువాపు, చర్మ ముద్ద రోగాల రాకుండా నివారించవచ్చు.

**కె.శరత్‌చంద్రారెడ్డి,**
**పశువైద్యాధికారి, కాటూరు**

# అధిక వర్షాలకు పరిలో జాగ్రత్తలు

**రేణిగుంట:** తుపాను కారణంగా ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాల నేపథ్యంలో వరిలో నష్ట తీవ్రతను తగ్గించటానికి చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి రాని కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డా.ఎస్.శ్రీనివాసులు పలు సూచనలు, సలహాలు చేశారు.

**నీట మునిగితే..** వర్షాలకు నారు మడిలో విత్తిన చల్లిన 2-3 రోజుల వరుసులో 3 రోజుల కన్నా ఎక్కువ నీట మునిగితే మొలక శాతం గణనీయంగా తగ్గుతుంది. పిల్లెనత తగ్గగా నీరు బయటకు తీసి వేయాలని, నారు మడిలో చల్లిన విత్తనం మొలక కట్టకుండా పొడి విత్తనం చల్లితే 5 రోజులు విత్తనం నీట మునిగినా మొలక శాతం దెబ్బు తినదన్నారు. మొలక కట్టిన విత్తనం చల్లిన ఢ్రుయితే 3 రోజులు వరకు నీట మునిగినా మొలక శాతం దెబ్బు తినకుండా మొలక వస్తుందని అందువల్ల పిల్లెనత తగ్గగా నీటిని బయటకు పంపే ఏర్పాటు చెయ్యాలని తెలిపారు. విత్తిన 7 నుంచి 30 రోజుల మధ్యలో నారు 5 రోజులు కన్నా ఎక్కువ మునిగితే నారు దెబ్బతినే అవకాశం ఉండని, నారు మడి నుంచి 5 రోజుల లోపు నీరు పూర్తిగా బయటకు తీసిన తర్వాత కిలో యూరియా, కిలో పొటాష్ ఎరువులను పైపాటుగా చేయాలి. చలి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఖాస్పరం 6 కిలోలు సూపర్ ఫాస్ఫేట్ చేయాలని తెలిపారు. ● నారు మడికి తెగుళ్ల సోకకుండా కార్బెండిజంను గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

**నారుమడి అధిక వర్షాలకు గురైతే..** నీట మునిగిన నారుమళ్ల తగ్గగా తట్టుకునేందుకు 5 సెంట్ల నారు మడికి కిలో యూరియా, కిలో పొటాష్ ఎరువులను పైపాటుగా చేయాలి. చలి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఖాస్పరం 6 కిలోల సూపర్ ఫాస్ట్ చేయాలి. తర్వాత కార్బెండిజంను గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

# పరీక్ష ఫలితాల విడుదల

**తిరుపతి(గుహిపాల వర్సిటీ), నూన్‌కుటీడ:** శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో ఇటీవల పలు కోర్సుల విద్యార్థినులకు నిర్వహించిన సెమిస్టర్ పరీక్ష ఫలితాలను ఆ విభాగం ప్రొఫెసర్ అపికారులు విడుదల చేశారు. సెప్టెంబరులో నిర్వహించిన ఎంఏ ఎకనామిక్స్ రెండో సెమిస్టర్, నవంబరులో నిర్వహించిన ఎల్‌ఎల్‌ఎం నాలుగో సెమిస్టర్, బీఏ, ఎంఎ పబ్లిక్ పాలసీ-అంత్రాపాలజీ కోర్సు పదో సెమిస్టర్, ఎమ్మెస్సీ ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ఫుడ్ టెక్నాలజీ కోర్సు ఏడో సెమిస్టర్ ఫలితాలను విడుదల చేసినట్లు వర్సిటీ పరీక్షల కార్యాలయం అపికారులు తెలిపారు. ఫలితాలు వర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు.

# పరిష్కారం చూపండి సారూ..!

- మండలాల్లో ఆలకించట్లేదు
- గ్రీవెన్స్‌లో అర్జీదారుల వినతి

**నూన్‌కుటీడ, చిత్తూరు కలెక్టరేట్**

తమ వినతులపై విచారణ చేపట్టి న్యాయం చేయాలంటూ అర్జీదారులు వేడుకున్నారు.. క్షేత్రస్థాయిలో ఇచ్చిన అర్జీలకు ఎలాంటి పరిష్కారం లభించలేదని కలెక్టరేట్‌లో ఉన్నతాధికారుల ఎదుట వాపోయారు.. మండల కార్యాలయాలకు వెళ్లి అర్జీలు అందిస్తుంటే వాటిని పట్టించుకుంటున్నా నాయకే లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. అధ్యుడ సరైన సమాధానం కూడా చెప్పట్లేదని.. అందుకే శక్తమైనా.. నష్టమైనా శ్రమకొర్చి కలెక్టరేట్‌ వరకు వచ్చామని కొన్నిటి పర్యంతమయ్యారు.. కనీసం జిల్లా అధికారులైనా తమ గోడు ఆలకించి సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన బాధితులు విన్నవించారు.

## దౌర్జన్యం చేసి ఆక్రమించారు

మా అమ్మ పేరిట గ్రామంలో 4.12 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమి ఎన్నో ఏళ్లగా తమ అనుభవంలో ఉంది. గ్రామంలోని కొందరు దౌర్జన్యం చేసి ఈ భూమిని ఆక్రమించారు. దీనిపై అధికారులు విచారణ చేపట్టి ఆ భూమి తమకు దక్కేలా చర్యలు చేపట్టాలని విన్నవిస్తున్నా.

**-తిప్పయ్య, జె.ఐ.కొత్తూరు, వి.కోట మండలం**

## కార్యులో వివరాలు అప్‌డేట్ చేయాలి..



కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాం. ప్రస్తుతం అద్దె ఇంట్లో ఉంటున్నా. నాకు ఇటీవలే వివాహం జరిగింది. నా పేరిట ప్రభుత్వం ఇంటి స్థలం మంజూరు చేసి గృహ నిర్మాణ పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలి. నా వివరాలు రేషన్ కార్డులో అప్‌డేట్ అయితేనే పథకాలు వర్తిస్తాయి. అధికారులు స్పందించి రేషన్ కార్డు అందించాలని వేడుకుంటున్నా.

**-ధ్రియాంక, వైఎన్‌కర్ కాలనీ, చిత్తూరు నగరం**

## కాలువ పోరంబోకు భూమున్ని ఆక్రమించారు..

మా పంచాయతీలో ఆరిమాకులపల్లిలో కాలువ పోరంబోకు భూమున్ని ఆక్రమించి కొందరు వ్యక్తులు ఆక్రమించి.. మామిడి, అరటి, నిమ్మ చెట్లు నాటారు. ఆక్రమణదారులు కాలువ పక్కన భూములున్న రైతుల్ని బ్యుందులకు గురిచేస్తున్నారు. అంతా వారి ఇష్టారాజ్యంగా మారింది. అధికారులు విచారించి చర్యలు చేపట్టాలని అర్థిస్తున్నా.

**-దామోదర్‌చౌదరి, దాసరిపల్లి, యాదమరి మండలం**

# ప్రశ్న జవాబు

**రేణిగుంట, నూన్‌కుటీడ:** వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు సమాధానాలు చెబ్తిన రాని కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు.

**ప్రశ్న:** వరిలో ఆకు ముడత పురుగు ఎక్కువగా ఉంది. నివారణ తెలపగలరు

**- వెంకటేశ్వర్లుగారయ్యుడు, రైతు, పిచ్చాట్టూరు మండలం**

**జవాబు:** గొంగళి పురుగులు ఆకుల లోపల దాగి ఉండి పత్ర హరితాన్ని గోకి తినేయడంతో ఆకులు తెల్లబడి పోతాయి. పంట ప్రతి దశలోనూ ఈ పురుగు ఆశించి నష్టం కలుగచేస్తోంది. పోతూ దశలో నష్టం ఎక్కువగా ఉంటుంది. పిలకల దశలో చేనుకు ఆడ్డంగా తాడుతో 2-3 సార్లు లాగితే పురుగులు కింద పడిపోతాయి. క్లోరిపైరిఫాస్ 500 మిల్లీ లీటర్లు లేదా ఆసిఫేట్ 300 గ్రాములు లేదా కార్బాఫ్యూరాన్ 400 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిసి ఎకరా పొలంలో పిచికారీ చేయాలి లేదా కార్బాఫ్యూరాన్ 4జీ గుళికలు ఎకరాకు 8 కిలోలు వేయాలి.

# రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

**చిత్తూరు కలెక్టరేట్, నూన్‌కుటీడ:** ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని జేసీ విద్యాధరి ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులతో సోమవారం నిర్వహించిన సమీక్షలో జేసీ మాట్లాడారు. ప్రస్తుతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులకు ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. ఎంపిక చేసిన పంటల్ని సాగు చేస్తూ నిర్ణిత వ్యవధిలోగా ప్రీమియం చెల్లించిన రైతులు పథకానికి అర్హులన్నారు. బీమా చేసిన పంట వివరాల్ని ఈ-పంటలో నమోదు చేయాలన్నారు. అధికారులు ముగింపోక్షష్ణ, మండ సూదన్‌రెడ్డి, ఎడీఏం హరీష్, ఆర్డీవో శ్రీనివాసులు, సీపీవో సాంబశివారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జేసీ విద్యాధరి

# గణనాథుడి సేవలో ఎస్‌సీసీ ఉమ్మడి రాష్ట్ర డీజీ

**కాణిపాకం, నూన్‌కుటీడ:** శ్రీ వరసిద్ధి వినాయకస్వామిని ఎస్‌సీసీ ఉమ్మడి రాష్ట్ర డైరెక్టర్ జనరల్ మందసూదన్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈవో పి.గురుప్రసాద్, అర్చకులు రాజగోపురం వద్ద వారికి స్వాగతం పలికారు. వారు స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. పంచతీర్థాల వేదాశీర్వచనం చేశారు. ఆలయ సూపరింటెండెంట్ వాసు, ఇన్‌స్పెక్టర్ విష్ణుశ్రీ పాల్గొన్నారు.

మధుసూదన్‌రెడ్డికి శ్రీఘ్రకి అందజేస్తున్న ఈవో గురుప్రసాద్

| వెంకాబో కొల్లై ధరలు | |
|---|---|
| ద్రాయిలర్ (రైతు ధర) | 92 |
| రిఫైల్ | 114 |
| లేయర్ | 110 |
| ద్రాయిలర్స్ | 165 |
| ద్రాయిలర్స్ స్కిన్ లెస్ | 188 |
| లేయర్ మాంసం | 187 |

## సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఏర్పాటుచేయాలి

**చిత్తూరు కలెక్టరేట్, నూన్‌కుటీడ:** చిత్తూరులో స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని కలెక్టర్ సుమిత్‌కుమారేత.. భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు విన్నవించారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో ప్రధాని నరేంద్రమోదీ ఫొటో తప్పక ఏర్పాటు చేయాలని కోరారు.

# ఏఎస్పీ చెప్పినా దిక్కులేదు!

- ఫిర్యాదు తీసుకోనన్న సీఐ
- పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్‌లో బాధితుడి ఫిర్యాదు

బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ మణికంఠ

**చిత్తూరు (నేరవార్తలు), నూన్‌కుటీడ:** గ్రీవెన్స్‌ను వస్తే వారం రోజుల్లో సమస్య పరిష్కరించి న్యాయం చేస్తామని ఏఎస్పీ చెప్పినా మాటకే దిక్కు లేకుండా పోయింది. ఓ బాధితుడు రెండు వారాలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరగకపోగా.. అధికారుల మింత వైఖరి వెలుగుచూసింది. చిత్తూరు న్యూటౌన్‌ పోలీసులు తన భార్యపై వేధింపులకు పాల్పడుతున్నారని చెందిన ప్రకాష్‌రెడ్డి (పైవేటు ఉద్యోగి). గత నెల 20న బస్టాండులో తన భార్యపై కొలిసి వేధించారని ఆరోపిస్తూ ఫిర్యాదు తీసుకోవాలని అంగీకరించలేదు. ల్యాప్‌టాప్ తాను ఉద్యోగం చేసే సంస్థకు చెందినది కావడంతో ఫిర్యాదు ఇచ్చి ఎస్‌ఐ ఆర్ కాపీ కార్యాలయంలో చూపాలని కోరినా ఫలితం లేదు. గత వారం గ్రీవెన్స్‌లో ఏఎస్పీని సంప్రదించగా.. అయిన చిత్తూరు డీఎస్పీకి సిపార్సు చేసి ఫిర్యాదు నమోదు చేయించాలని ఆదేశించారు. డీఎస్పీ.. సీఐకి ఫోన్ చేసి చెప్పగా.. తాను ఫిర్యాదు తీసుకోనని సీఐ చెప్పడంతో నివ్వెరపోయిన బాధితుడు వెనుదిరిగాడు. ఇదే విషయాన్ని సోమవారం గ్రీవెన్స్‌లో ఏఎస్పీకి ఫిర్యాదు చేశారు. ● జిల్లా వ్యాప్తంగా కుటుంబ సమస్యలు 9, మోసం 2, వేధింపులు 3, భూ సమస్యలు 7, గగడు సమస్యలు 9 సొప్పున 24 సొప్పున వచ్చిన ఫిర్యాదులను ఏసీ మణికంఠ, ఏఎస్పీ రాజశేఖర్‌బాబు స్వీకరించారు. వారిని వారం లోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## 'నగ్న వీడియోలు తీసి బెదిరిస్తున్నారు'

తన భార్యకు మత్తు కలిపిన వాటి తాగించి నగ్న వీడియోలు చిత్రీకరించి బ్లాక్‌మెయిల్ చేస్తూ రూ.35 లక్షలు మోసం చేశారని ఓ వ్యక్తి గ్రీవెన్స్‌లో ఎస్పీకి ఫిర్యాదు చేశారు. పలుమార్లు డబ్బులు వ్యాపారం చేసే ఓ మహిళ దుకాణానికి.. తన భార్య జనవరి 18న వెళ్లగా మత్తు కలిపిన కాఫీ తాగించగా ఆమె స్పృహ కోల్పోయిందన్నారు. ఆపై ఆమె నగ్న వీడియోలు చిత్రీకరించారన్నారు. మొకువ వ్యాపార వీడియోలు చూపి బెదిరిస్తూ బ్లాక్‌మెయిల్ చేస్తూ ఖుటిబలరక రూ.35 లక్షలు కాజేశారన్నారు. స్టారిక పోలీసుస్టేషన్ మట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా న్యాయం జరగలేదని, అందుకే చిత్తూరు వచ్చామని బాధితురాలి భర్త వాపోయారు.

# వైభవంగా లక్ష దీపోత్సవం

ఆలయంలో దీపాలు పెడుతున్న మహిళలు

కాళ్లక దీపం పట్ట మొక్కు తీర్చుకుంటున్న మహిళలు

**పుత్తూరు, నూన్‌కుటీడ:** పట్టణంలోని శ్రీకామాక్షీ సమేత శ్రీసదాశివేశ్వరాలయంలో తమిళ కార్తిక సోమవారం సందర్భంగా లక్ష దీపోత్సవాన్ని మనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. శివసేవకుల ఆధ్వర్యంలో నంది వాహనంపై స్వామి, అమ్మవారులను ఊంచి ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు పెద్దసంఖ్యలో హాజరై దీపాలు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. కళ్యాణిగిరి తిరుగమలై చిత్తూరు జిల్లా ఆధ్యక్షుడు మాధవనాయుడు, శివసేవకులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# బస్సు దిగుతూ ప్రయాణికుడి మృతి

**పలమనేరు, నూన్‌కుటీడ:** పలమనేరు సమీపంలోని నాగమంగళం వద్ద ఆర్టీసీ బస్సు దిగుతూ ధనుంజయ(50) అనే ప్రయాణికుడు ఆలియాస్ పడి మృతి చెందారు. సోమవారం రాత్రి కుప్పం నుంచి పలమనేరు మీదుగా ప్రయాణికి గురయ్యారు. బస్సు దిగుతున్న సమయంలో కాలు జారడంతో రోడ్డపై పడి అక్కుడికక్కడే మృతిచెందారు. ఆయుకి ఈ సంఘటనకు సంబంధించి పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

**చిత్తూరు(నేరవార్తలు), నూన్‌కుటీడ:** చిత్తూరు నగరం కొండమిట్ట ఏఆర్ టాప్‌లైన్ వద్ద గంజాయి విక్రయిస్తున్న మార్తి అలియాస్ రామమూర్తి అలియాస్ అరెప్ప చేశామని చిత్తూరు ఒకటో పట్టణ సీఐ జయరామయ్య తెలిపారు. ఏఆర్ టాప్ లైన్ వద్ద ఉన్న శిథిలమైన నివాస ప్రాంతంలో అనుమానాస్పదంగా ఉన్న వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా వారి వద్ద రూ.65 వేలు విలువ చేసే 2.175 కిలోల గంజాయి గుర్తించి స్వాధీనం చేసుకున్నామని, వీరిని రిమాండ్‌కు తరలించామని చెప్పారు.

# దుకాణంలో చోరీ

**పలమనేరు:** రెడ్డిమాను సర్కిల్ వద్ద పుహలేందికి చెందిన గోనెసంచుల దుకాణంలో చోరీ జరిగింది. ఆదివారం రాత్రి దుకాణ తాళాలు తెరిచి రూ.40 వేల నగదు, కొన్ని వెండి నాణేలు తీసుకెళ్లారు. సోమవారం బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ● ప్రభుత్వ దీగ్రీ కళాశాలలోని ఇన్‌బోర్ స్టేడియంలో రూ.33 వేల విలువ చేసే ఆట వస్తువులు చోరీకి గురయ్యాయి. ఆదివారం రాత్రి తాళాలు పగులకొట్టి క్రికెట్ బ్యాట్లు, బాల్స్, క్రికెట్ కిట్ బాలాజీకి చెందిన ఆట వస్తువులు ఎత్తుకెళ్లారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# డీఈఈడీ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల విడుదల

**చిత్తూరు విద్య:** డీఈఈడీ మొదటి సంవత్సరం సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను ప్రభుత్వం విడుదల చేసింది డీఈఈడీ వర లక్ష్మి సోమవారం తెలిపారు. ఆయూ ఫలితాలను www.bse.ap.gov.in వెబ్‌సైట్‌ నుంచి తెలుసుకోవచ్చున్నారు.

# చెరువులో దూకి యువకుడి ఆత్మహత్య

**చిత్తూరు(నేరవార్తలు), నూన్‌కుటీడ:** స్థానిక గొడుగుమారుకుల చెందిన విజయకుమార్(38) కొద్దిరోజులు నుంచి మతిస్థిమితం లేక బాధపడుతూ విరిక్తి పొందుతున్నారు. సోమవారం మద్యాహ్నం గంగనేని చెరువు వద్దకు వెళ్లి ఉన్నపళంగా అందులో దూకారు. స్థానికులు గుర్తించి కాపాడేందుకు యత్నించినా ఆతడి ఆచూకీ కనిపించలేదు. స్థానికుల సమాచారం మేరకు ఒకటో పట్టణ పోలీసు అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి గాలింపు చేపట్టి 40 నిమిషాల తరువాత మృతదేహాన్ని వెలికి తీసి ఆతడి కుటుంబీకులకు సమాచారం ఇచ్చి కేసు నమోదు చేశారు.

# బావలో శవమై తేలి..


విజయేంద్ర (పాతచిత్రం)

**గంగవరం, నూన్‌కుటీడ:** పెద్దపంజాణి మండలం కొగిలేరు పంచాయతీకి చెందిన విజయేంద్ర సోమవారం పొడుపకున బావలో శవమై తేలారు. సీఐ ప్రసాద్ కథనం మేరకు.. శనివారం విజయేంద్ర తన దినుక్ర వాహనంలో ఇంటి నుంచి బయలుదేరి కల్లపల్లె సమీపంలోని పంచకి వచ్చి వద్ద మద్యం తాగి బావిలో పడ్డాడని స్థానికులు తెలపడంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది రెండు రోజులుగా బావిలో గాలింపు బయటకు తీశారు. మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు. శవపరీక్ష నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పీఎం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడు..


విజయ్ (పాతచిత్రం)

**పలమనేరు, నూన్‌కుటీడ:** పట్టణంలోని గొల్లిచ్చకేటూరు గ్రామానికి చెందిన విజయ్(21) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. సోమవారం ఉదయం గ్రామ పొలివిలరట్లోని చెట్టుకు వేలాడుతూ మృతదేహం కనిపించింది. ఒంటెప్పి గాయాలు ఉండటంతో ఆతని మృతిపై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల కిందట సమీప బంధువులతో గొడవ పడ్డారని పోలీసులు తెలిపారు. ఆ కారణంగా ఆత్మహత్య చేసుకున్నారా.. ఎవరైనా కొట్టి చంపేశారా అనేది నిర్ధరణ కావాల్సి ఉందని చెప్పారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


# కెనరా బ్యాంక్ / సిండికేట్ బ్యాంక్

**కెనరా బ్యాంక్** (ప్రాంతీయ కార్యాలయం)
జనరల్ ఆస్పిట్రేషన్స్ విభాగం, సర్కిల్ ఆఫీసు, తిరుపతి, 3వ అంతస్తు, కపిల్ ఆర్కేడ్, 13-పి, ఆర్ ఓ రోడ్డు, బాలి నగర్, లీలామహల్, తిరుపతి, ఆంధ్రప్రదేశ్-517507.
ఫోన్ : 0877-2503828, ఇ-మెయిల్ ఐడి: gacotpt@canarabank.com

**ఆపరణ కావలెను**

మా బ్రాంచ్ కొరకు ఈ క్రింది ప్రాంతాలలో అనుభవమున్న బ్రహ్మోర్ మరియు మెయిన్‌రోడ